విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు జిల్లా

ఆస్తి తగాదాల నివారణకే సమగ్ర భూసర్వే: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు:గ్రామాల్లో ఆస్తులు పొలాల తగాదాల నివారణకే సమగ్ర భూ సర్వే నిర్వహించినట్లు నెల్లూరు ఎంపీ,ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. రూరల్ మండలంలోని ఉప్పుటూరుగ్రామంలో బుధవారం సాయంత్రం జరిగిన భూ హక్కు సర్వే పత్రాలపంపిణీకార్యక్రమంలోపాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చాలా ఊళ్ళల్లో ఇళ్లకు పత్రాలు లేవు. అలాగే సర్వే నెంబర్లు తెలియవు. ఈ కారణంగా ఎన్నో తగాదాలు గొడవలు నివారించడానికి ఈ సమగ్ర భూ సర్వే చక్కగా ఉపకరిస్తుందని తెలిపారు. ఉప్పుటూరు గ్రామం తో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని, ఈ గ్రామంలో మంచినీటి వసతిని తన సొంత నిధులతో ఏర్పాటు చేశానని గతాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ మండలానికి ఇప్పటికే రెండు కోట్ల నలభై లక్షల రూపాయలనుమంజూరు చేసారని, ఇప్పుడు మళ్లీ అభివృద్ధి పనులకు గాను కోటి80లక్షల రూపాయలు కేటాయించనున్నట్టు తెలిపారు. అదేవిధంగా జడ్పీ నిధుల నుంచి వాటర్ ట్యాంకును కూడా మంజూరు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసిబిమాజీ చైర్మన్ విజయ్ కుమార్ రెడ్డి,రూరల్ మండలాధ్యక్షుడు విజయ్కుమార్, గ్రామ సర్పంచ్ సుబ్బారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు మాట్లాడారు.విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, నెల్లూరు నగర కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, ఒరిస్సా శ్రీనివాసులు రెడ్డి, అవినాష్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య, హరిబాబు యాదవ్, పాలకీర్తి రవి, శ్రీకాంత్ రెడ్డి, సురేందర్ రెడ్డి, మధు, చెవిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నారపరెడ్డి, జడ్పిటిసి సుధాకర్ రెడ్డితదితరులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికులు కొన్ని సమస్యలను నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తేగా, వెంటనే వాటి పరిష్కారాన్ని కృషి చేస్తానని చెప్పారు.

చేనేతను ప్రోత్సహిద్దాం-నేతన్నను ఆదరిద్దాం:మేయర్

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు:చేనేత, హస్తకళలను ప్రోత్సహించి వాటిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న కళాకారులను ప్రతిఒక్కరూ ఆదరించాలని నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతిజయవర్ధన్ పిలుపునిచ్చారు. స్థానిక దర్గామిట్ట లోని ఎన్జీఓ హోం నందు శ్రీ కళాదర్శిని హ్యాండ్ లూం, హ్యాండిక్రాఫ్ట్ ఎక్జిబిషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేనేత హస్తకళా మేళాను నగరపాలక సంస్థ మేయర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చేనేత, హస్తకళలపై ఆధారపడి ఎన్నో కుటుంబాలు జీవిస్తున్నాయని, మన తెలుగు రాష్ట్రాల చేనేత వస్త్రాలకు ప్రపంచ వ్యాప్త గుర్తింపు ఉందన్నారు. పోచంపల్లి, ఉప్పాడ, మంగళగిరి, ధర్మవరం చీరలకు దేశంలోని వివిధ ప్రాంతాలలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి పొందాయని తెలిపారు. చేనేత కళాకారులకు ఇప్పటికీ కొంత ఇబ్బందులు ఎదురవుతూనే ఉన్నాయని, ముఖ్యంగా ముడిసరకు ధరల్లో పెరుగుదల, తయారు చేసిన వస్త్రాలకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు లేకపోవడం వంటి సమస్యలను ఎదుర్కొంటున్నారని, అయినప్పటికీ వారు ఈవృత్తిని వదలకుండా కొనసాగిస్తున్నారని మేయర్ పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో చేనేత హస్తకళా మేళా వంటి కార్యక్రమాలు చేనేత కళాకారులకు ఎంతో ఉపయోగపడుతాయని, నేరుగా వారే తమ ఉత్పత్తులను విక్రయించడానికి వీలుంటుందని మేయర్ తెలియజేశారు. ప్రతిఒక్కరూ చేనేత హస్తకళామేళాను సందర్శించి వారిఉత్పత్తులనుకొనుగోలు చేసి చేనేత,హస్తకళలకళాకారులనుఆదరించాలని మేయర్ ఆకాంక్షించారు.

బోగోలులో రైతులకు మండల స్థాయి శిక్షణా శిబిరం

విశాలాంధ్ర–బిట్రగుంట:బోగోలు మండల ప్రజాపరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం నెల్లూరు ఆత్మ మరియు జిల్లావనరుల కేంద్రం ఆధ్వర్యంలో మండలంలోని రైతులకు ఒక్కరోజు శిక్షణా శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరులకేంద్రం, నెల్లూరు వ్యవసాయ సహాయ సంచాలకులు సి. మారుతీ దేవి మాట్లాడుతూ చిరుధాన్యాలలో ఇనుము, ఖనిజలవణాలు మరియు పీచు పదార్థాలు అధికమని వీటిలో ఉండే అనేక రకాల పోషకాలు శరీరానికి చాలామేలు చేస్తాయని మనఆరోగ్యాన్ని కాపాడతాయని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులతో చిరుధాన్యాలనిసాగు చేసుకోవాలనీ మరియు వాటిసాగు వివరాలను వివరించారు. కృషి విజ్ఞానకేంద్రం, నెల్లూరు విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా.ఎస్ లోకేష్ బాబుడ్రోన్ టెక్నాలజీ మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు గురించి అలాగే జీవన ఎరువుల గురించి వివరించారు. జిల్లావనరులకేంద్రం వ్యవసాయ అధికారి ఈ. శైలజ కుమారి మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలని, వాటి ఫలితాలు ఆధారంగా ఎరువులు మోతాదు నిర్ణయించుకొని ఖర్చు తగ్గించుకోవాలని సూచించారు. అలాగే వరిలో ఆశించే పురుగులు మరియు తెగుళ్ల గురించి మట్టి నమూనా సేకరణా పద్ధతి మరియు పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత మరియు వాటి అవశ్యకత గురించి వివరించారు. బోగోలుమండల వ్యవసాయ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతు ముఖ్యంగా మండలంలో ఉన్న వ్యవసాయ పరిస్థితులు మరియు తీసుకోవలసిన చర్యలను వివరించారు. అలాగే పంట నమోదు అవశ్యకత, సిసిఆర్సి కార్డుల మరియు పిఎంకిసాన్‌లగురించి వివరించారు. ఈకార్యక్రమంలో మండల రైతులు మరియు వి.ఏ.ఏలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌లో బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: మండలంలో గురువారం బహుజన టీచర్స్ అసోసియేషన్ సభ్యత్వ నమోదు క్యాంపెయిన్ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంగా మహేంద్ర, జిల్లా కౌన్సిలర్ కోటకొండ శామ్యూల్,,జిల్లా నాయకులు దుప్పుల వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి దేపూరి శివన్నారాయణ, నూతలపాటి రమణయ్య,నీలం నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశానికి వేళకు హాజరుకండి :ఎంపీపీ

విశాలాంధ్ర -మనుబోలు: మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు పంచాయితీ కార్యదర్శులు సరైన సమయానికి హాజరుకావాలని ఎంపీపీ వజ్రమ్మ సూచించారు. ఆమె అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ముందుగా వైద్యశాఖ ఏవో రాజయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉన్నామని గత సంవత్సరంలో మడమనూరులో డెంగ్యూ చికెన్ గున్యా విజృంభించాయని వాటి నివారణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాకుండా ప్రతి సచివాలయ పరిధిలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యం పట్ల నిత్యం శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కార్తీక్ మాట్లాడుతూ గడపగడపకు ప్రభుత్వంలో 26 సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని మంత్రి ఆదేశాల మేరకు 24 వర్కులను పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ఇంకా డ్రైన్లకు సంబంధించి మన బోల్ లో రెండు వర్కులు పూర్తి చేయవలసి ఉందని త్వరగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. అదేవిధంగా గురువిందపుడిలో వారం రోజుల్లో రెండు వర్కులు ప్రారంభించి పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఎక్కడైనా పైపులు లీకేజీలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కారం చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. అదేవిధంగా ట్యాబుల సమస్య ఏమైనా ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వ్యవసాయ శాఖ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో మండలంలో మూడువేల ఎకరాలు సాగు చేస్తున్నారని 16లు సాగు చేస్తున్నారని ప్రతి ఒక్కరూ ఈ క్రమ చేసుకోవాలని పలు బ్యాంకుల ద్వారా రుణాలు పొందాలంటే ఈ తప్పనిసరి అని అన్నారు. అదేవిధంగా 50 శాతం సబ్సిడీతో విత్తనాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. పీఎం కిసాన్ యోజన 200703 మందికి ఈ కేవైసీ చేసుకోనందున అందలేదని వివరించారు. దైవంగా త్వరలో రైతులకు పనిముట్లు అందజేసే కార్యక్రమం కూడా అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. విత్తనాల కొరతపై మనుబోలు ఉప సర్పంచ్ జె సి ఎస్ కన్వీనర్ కడివేటి చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నించగా ఏవో వివరణ ఇచ్చారు. హౌసింగ్ ఏఈ రవికుమార్ మాట్లాడుతూ 2484 ఇల్లు మండలంలో మంజూరు అయినాయని 450ళ్ళు పూర్తి కావచ్చు దశలో ఉన్నాయని 4 70 ఇల్లు బేస్మెంట్ లెవెల్ లో ఉన్నాయని మిగతా ఇల్లు నెలాఖరులోపు ప్రారంభించేందుకు కృషి చేస్తామని అన్నారు. త్వరలో గృహప్రవేశాలు కూడా కొంతమంది సిద్ధంగా ఉన్నారని వివరించారు. కాంట్రాక్టర్ల లోపం వల్ల మండలంలో నిల నిర్మాణం జరిగిందని త్వరలో తీసుకొని పూర్తిస్థాయిలో ఇళ్ల నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణమ్మ మాట్లాడుతూ గర్భవతులు బాలింతలకు నిత్యం అందుబాటులో ఉండి పోషకాహారం అందిస్తున్నామని అన్నారు. అదేవిధంగా చిన్నారులకు బాలామృతం గుడ్లు పాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రత్యేక యాప్ ద్వారా బియ్యం చక్కెర వైఎస్ఆర్ కిట్టు కూడా అందజేస్తున్నామని అన్నారు. మండలంలో అంగన్వాడీ పోస్టుల ఖాళీ వివరాలను వెల్లడించారు. ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ మనుబోలు మండలంలో ప్రస్తుతానికి ఇరిగేషన్ సమస్యలు లేకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మంత్రి గారి ఆదేశాల మేరకు తమ శాఖలో ముందుకు సాగుతామని అన్నారు. పశు వైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో 16 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగిందని అన్నారు అదేవిధంగా గొర్రెలకు కూడా టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. గృహ శిలపై రైతులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నెలకు ఒకసారి ఆర్బీకే ప్రాంగణంలో ప్రత్యేక క్యాంపులను ఏర్పాటు చేస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంఈఓ రమేష్ మాట్లాడుతూ మండలంలోని 16 స్కూల్ లను పరిశీలించడం జరిగిందని ప్రతి ఒక్కరు విద్యావ్యవస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాబోయే సంవత్సరంలో విద్యార్థులు మరింత ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం వెలుగు ఎన్ఆర్ఈజీఎస్ తదితర శాఖల వారీగా వివరాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అనితమ్మ, వైస్ ఎంపీపీ వెంకట రమణారెడ్డి ,ఈ ఓపి ఆర్ డి ప్రసాదరావు అన్ని గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ద్వైవార్షిక నగదు మంజూరు కింద జిల్లాలో 6,891మందికి లబ్ధి:కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు:జిల్లాలో ద్వైవార్షిక మంజూరు కింద అర్హత కలిగిన 6,891 మంది లబ్ధిదారులుకు వివిధ పథకాల ద్వారా 9.08 కోట్ల రూపాయలను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేయడం జరిగిందని జాయింట్ కలెక్టరు ఆర్. కూర్మనాథ్ పేర్కొన్నారు.తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నవరత్నాలు - ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా బటన్ నొక్కినేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నెల్లూరు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్. కూర్మనాథ్, డిఆర్డిఏ, మెప్మా పిడీ లు సాంబశివా రెడ్డి, రవీంద్ర, డిడి సోషల్ వెల్ఫేర్ రమేష్, జిల్లా బిసివెల్ఫేర్ అధికారి వెంకటయ్య,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖఅధికారినిర్మలాదేవి, ద్వైవార్షిక నగదు మంజూరు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ద్వై వార్షిక నగదు మంజూరు కింద జిల్లాలోని 6,891 మందికి 9.08 కోట్ల రూపాయల మెగా చెక్కును, పింఛన్దారులకు పింఛన్ మంజూరు పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, లబ్ధిదారులకు అందచేశారు. ఈ సంధర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, నవరత్నాల కార్యక్రమం కింద రాష్ట్ర ప్రభుత్వం పేద బడుగు వర్గాల అభ్యున్నతికి నవరత్నాల కార్యక్రమం క్రింద అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. ఏదైనా సాంకేతిక కారణాలు, ఇతరత్రా కారణాల వలన వివిధ సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులకు ద్వై వార్షిక నగదు మంజూరు కింద రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత లబ్ధిదారులకు వారి ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభించడం జరిగిందన్నారు. అందులో భాగంగా జిల్లాలో అమ్మఒడి పథకం కింద 896 మందికి ఒక కోటి 34 లక్షల 40 వేల రూపాయలు, చేదోడు పథకం కింద 2506 మందికి 2 కోట్ల 50 లక్షల 60 వేలు, ఈబిసి నేస్తం కింద 617 మందికి 92.55 లక్షలు, మత్స్యకార భరోసా కింద 5 మందికి 50 వేలు, నేతన్న నేస్తం కింద 33 మందికి 7.92 లక్షలు, జగనన్న విద్యా దీవెన కింద 1557 మందికి 3 కోట్ల 3 లక్షల 29 వేల రూపాయలు, జగనన్న వసతి దీవెన కింద 1206 మందికి ఒక కోటి 13 లక్షల 86 వేలు, రైతు భరోసా కింద 71 మందికి 5.10 లక్షలు మొత్తం 6891 మంది లబ్ధిదారులకు 9.08 కోట్లరూపాయలు వారి ఖాతాల్లో నగదును జమచేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇంక నూ అర్హత వుండి ఏపథకం కింద లబ్ధి అందకపోతే దగ్గరలోని సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ వివరించారు.

రూరల్‌లో శరవేగంగా అభివృద్ధి పనులు: ఎంపీ ఆదాల

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు:నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో అభివృద్ధి పనులుశరవేగంగాజరుగుతున్నాయనినెల్లూరు ఎంపీ,ఆదాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.19వ డివిజన్ లోని గోమతి నగర్లో పచ్చురవిశివారెడ్డిలఆధ్వర్యంలో రెండు డ్రైన్లు, ఒక రోడ్డుకు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎంపీ ఆదాల మాట్లాడుతూ 19వ డివిజన్లోని గోమతి నగర్ ప్రాంతం అభివృద్ధి చెందిన ప్రాంతమని, అయినా కొన్ని పనులు మిగిలిపోయి ఉన్నాయని తెలిపారు. 50 లక్షల రూపాయలతో రెండు డ్రైన్లు, పది లక్షలతో ఒక రోడ్డుకు శంకుస్థాపన చేశామని, వీలైనంత త్వరగా ఈ పనులు పూర్తవుతాయని తెలిపారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో మూడు కోట్ల 25 లక్షల రూపాయలతో పనులు పూర్తి చేశామని, మరో కోటి 20 లక్షల రూపాయలు మంజూరు చేసామని తెలిపారు. ఇంకా అవసరమైతే 20 నుంచి 30 లక్షల రూపాయలు మేరకు నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైసీపీ ప్రభుత్వం ఒక సంక్షేమమే కాకుండా అభివృద్ధి పనులను కూడా చేస్తోందని చెప్పారు. అభివృద్ధికి ఆకర్షితులైన పలువురు ముందుకు వచ్చి పార్టీలో చేరుతున్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు. అని రంగాల్లో అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నందున గడపగడప కార్యక్రమంలో స్థానికుల్లో సంతృప్తి కనిపిస్తోందని, దీంతో మళ్ళీ అధికారంలోకి వస్తామనే నమ్మకం రాజకీయ నేతల్లోనూ, కార్యకర్తల్లోనూ కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, కార్పొరేటర్లు మూలే విజయభాస్కర్ రెడ్డి, అశోక్ కుమార్, సుధాకర్ రావు, నూనె మల్లికార్జున యాదవ్, అవినాష్, వైసీపీ నేతలు పచ్చారవి, శివారెడ్డి, స్వర్ణ వెంకయ్య, కోటేశ్వర్ రెడ్డి, హరిబాబు యాదవ్, యేసునాయుడు, జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, సురేష్ రెడ్డి, హరిశ్చంద్ర రెడ్డి, నిజాముద్దీన్, వంశీ, పాశం శ్రీనివాసులు, మైపాడు అల్లా బక్ష్, పిండి సురేష్, నరసింహారావు, సురేష్ బాబు, మధు, శ్రీకాంత్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, ఆసిఫ్ పాల్గొన్నారు.

వెంకయ్య స్వామి ఆరాధోత్సవాల్లో పాల్గొన్న మంత్రి కాకాని

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: రోజు రోజుకిభగవాన్ శ్రీ వెంకయ్య స్వామి వారి ప్రాశస్త్యందశదిశలా వ్యాప్తి చెందుతుందని,ఇలాంటి గొప్ప ఆలయంసర్వేపల్లి నియోజకవర్గం లో ఉండడం నియోజకవర్గప్రజల అదృష్టమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం వెంకటాచలం మండలం గొలగమూడిలోని భగవాన్ శ్రీవెంకయ్య స్వామి 41వ ఆరాధోత్సవాల్లో భాగంగా చివరి రోజు రథోత్సవాన్ని పురస్కరించుకొని స్వామివారికి సతీ సమేతంగా మంత్రి పట్టు వస్త్రాలు సమర్పించారు.అనంతరం భక్తుల కర్పూర నీరాజనాలు, ఓం నారాయణ. ఆదినారాయణ నామ స్మరణలతో గొలగమూడి మారుమ్రోగగా, రథోత్సవాన్ని మంత్రి ప్రారంభించారు. రథంపై ఆశీనులైన వెంకయ్య స్వామి వారిని పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలు ఎమ్మెల్యే హోదాలో, రెండేళ్లు మంత్రి హోదాలో వెంకయ్య స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించే మహద్భాగ్యం తమకు లభించడం పూర్వజన్మ సుకృతమని మంత్రి చెప్పారు. దేశం నలుమూలల నుంచి ఆరాధన ఉత్సవాలకు భక్తులు విచ్చేసారని, ఆలయ పాలకమండలి సభ్యులు, అధికారుల సమన్వయంతో, భక్తుల సహకారంతో ఆరాధన ఉత్సవాలు విజయవంతంగా జరిగాయని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధి,సంక్షేమానికి నిరంతరం పనిచేస్తున్నముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై వెంకయ్య స్వామి ఆశీస్సులు మెండుగా ఉండాలని, సర్వేపల్లి నియోజకవర్గం ప్రజల ఆశీస్సులు, వెంకయ్య స్వామి దీవెనలతో మరో ఐదేళ్లపాటు స్వామి వారి సేవలో తరించే అవకాశం తనకు లభించాలని మంత్రి ఆకాంక్షించారు. తొలుత ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ అర్చకులు, పాలకమండలి సభ్యులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో మంత్రి పాల్గొన్నారు. వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. తదుపరి అన్నదాన సత్రంలో భక్తులకు భోజనంవడ్డించిన మంత్రి, వారితోకలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి బాలసుబ్రమణ్యం, ఆర్డిఓ మలోల, తాసిల్దార్ కృష్ణ, ఆలయ

దిశ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో– నెల్లూరు: దిశ పోలీస్ స్టేషన్ ను సందర్శించి, స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్, కౌన్సెలింగ్ గది, సిబ్బంది పనితీరును, డ్యూటీల నియామకం పలుపెండింగ్ కేసుల రికార్డులను క్షుణ్ణంగా ఎస్పీ పరిశీలించారు. రిసెప్షన్లో ఉండేవారు ఫిర్యాదు దారులతో గౌరవంగా మాట్లాడాలని, వారి యొక్క సమస్యను ఓపికతో తెలుసుకోవాలన్నారు. పెండింగ్ కేసులు పరిశీలించి, దర్యాప్తులో ఉన్న కేసులలో వృత్తి నైపుణ్యతతో శాస్త్రీయ పద్ధతులలో దర్యాప్తు పూర్తి చేస్తూ, సాంకేతిక పరిజ్ఞానము వినియోగించి నిందితులను అరెస్ట్ చేయాలని, జుడిషియల్ అధికారుల సమన్వయంతో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కాలేజీలు, స్కూల్ నందు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, మహిళల భద్రత, సైబర్ నేరాలు, లోన్ యాప్స్, టోల్ ఫ్రీ నంబర్లపై అవగాహన కలిగించాలని ఆదేశాలు.అనంతరం సిబ్బందితో మాట్లాడి, సమస్యలను తెలుసుకొని, వెంటనే పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు.

అప్రకటిత విద్యుత్ కోతల వలన అంధకారంగా మారిన రాష్ట్రం:చేజర్ల

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు::అప్రకటిత విద్యుత్ కోతలు కారణంగా శక్తికి మించి ఖర్చు చేస్తూ జనరేటర్లు వినియోగిస్తున్న ఆక్వా రైతులు అనాలోచిత నిర్ణయాలతో విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసిన వైసిపి ప్రభుత్వం అని దుయ్యబట్టారు. కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖరుల సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా రాష్ట్ర ప్రభుత్వం వేళా,పాళా లేకుండా గంటల కొద్ది అప్రకటిత కరెంటు కోతలు విధిస్తున్నది. రాష్ట్రంలో కరెంటు ఎప్పుడువస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో అయితే గంటల కొద్దికరెంటుకోతలువిధిస్తున్నారు. అదికూడా రాత్రి పూట గంటల కొద్ది కరెంటు కోతలు విధిస్తున్నందు వలన, ప్రజలు పడుతున్న బాధలు వర్ణాతీతం అన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా కరెంటు కోతలు విధిస్తున్నందు వలన ఆక్వా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. విద్యుత్కోతలు కారణంగా ఆక్వా రైతులు రొయ్యలను కాపాడుకోవడం కోసం, జనరేటర్లు ఉపయోగించాల్సి వస్తుంది. దీని వలన ప్రతి రైతు పై ప్రతి రోజూ రెండువేల నుండిమూడువేలుఅదనపు భారం పడుతుంది.ఎండా కాలంలో కరెంటుకోతలుఉండటం చూసాముకానీ, వర్షా కాలంలో కరెంటు కోతలు ఉండటం వైసిపి ప్రభుత్వం లోనే చూస్తున్నామన్నారు.విద్యుత్‌లో మిగులు రాష్ట్రంగా ఉన్న ఆంధ్ర ప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి అసమర్థ పాలనలో విద్యుత్ లోటు ఏర్పడి ఏడా పెడా కోతలు విధిస్తున్నారు. మరో వైపు ఏడా పెడా విద్యుత్ ఛార్జీలు పెంచారు.జగన్ మోహన్ రెడ్డి అనాలోచిత నిర్ణయాల వలన రాష్ట్రంలో విద్యుత్ రంగం నిర్వీర్యం అయ్యిందన్నారు.ప్రభుత్వం వెంటనే అప్రకటితవిద్యుత్ కోతలును ఎత్తివేసి ప్రజలను రైతులను ఆదుకోవాలన్నారు.ఈసమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జోనాదుల రవికుమార, కలికిసత్యనారాయణరెడ్డి, ఇంటురు విజయ్ బుదవరపు శివకుమార్, తదితరులు పాల్గొన్నారు

సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎంపిడివో

విశాలాంధ్ర–వరికుంటపాడు: సచివాలయ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా చూడాలని నూతన ఎంపీడీవో చేకూరి శ్రీదేవి అన్నారు. మండలంలోని తిమ్మారెడ్డిపల్లె సచివాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాలని ఆమె సూచించారు. సాంకేతిక కారణాలవల్ల కొంతమంది లబ్ధిదారులకు గతంలో ఇబ్బందులు తలెత్తినాయని ప్రస్తుతం వాటిని కూడా పరిశీలించి లబ్ధిదారులకు మంచి జరిగేలా చేయాలని ఆమె సూచించారు.

వినికిడి యంత్రాలను అందించిన దాతలు

విశాలాంధ్ర బ్యూరో–నెల్లూరు: ఐఆర్సి ఎస్ఎంఎస్ఆర్. స్పాస్టిక్స్ సెంటర్ ఎర్లీ ఇంటర్వెన్షన్ విద్యార్థిని ఫసిహ, మూగ చముడు వల్ల స్టాస్టిక్స్ సెంటర్లోచికిత్స పొందుతూ పెదరికంలో ఉన్నందున ఐఆర్సిఎస్ తలసేమియా కో కన్వీనర్ షేక్ పర్వీన్ వారి బృందము సుమారు 18 వేల రూపాయల విలువచేసే వినికిడి యంత్రంను వారి తల్లిదండ్రులైన షాకీర్ హుస్సేన్ సఫియాలకు స్పాస్టిక్స్ సెంటర్ కన్వీనర్ ఎం. వి. సుబ్బారెడ్డి కోకన్వీనర్ ఎన్. బలరామయ్య నాయుడు చేతుల మీదుగా అందించారు. ఐ ఆర్సిఎస్ డిజాస్టర్ మేనేజ్మెంట్ కన్వీనర్ టి. భాస్కర్ రెడ్డి టి.సునీత పాపమేథస్వీ మూడవ జన్మదినాన్ని పురస్కరించుకొని 75 మంది స్పాస్టిక్స్ సెంటర్ విద్యార్థులకు అన్న వితరణ కావించారు. ఈ కార్యక్రమములో ప్రిన్సిపాల్ గురునాథరావు,వైస్ ప్రిన్సిపాల్ ఉమా రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా వెంకయ్య స్వామి ఆరాధన ఉత్సవాలు

విశాలాంధ్ర–మనుబోలు:స్థానిక బీసీ కాలనీ సమీపంలోని రైల్వే గేటు వద్ద శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆలయంలో గురువారం ఆరాధన మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీనివాసులు వెంకయ్య స్వామి విగ్రహానికి వేదమంత్రాలతో శాశ్వతంగా పంచామృత అభిషేకాలు నిర్వహించి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. నవగ్రహ పూజలు 108 కళాశాలకు వివిధ నదీ జలాలతో సేకరించి కలిసి పూజను నిర్వహించి శిఖరానికి అభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం దునిపూజ పల్లకి సేవ నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని టెంకాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకున్నారు.

నూతన రైస్ మిల్ ప్రారంభం

విశాలాంధ్ర - కావలి : రూరల్ మండలం గౌరవరం గ్రామంలో గురువారం మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్ రెడ్డి అనుచరుడు దద్దాల ప్రభాకర్ గౌడ్ నూతన రైస్ మిల్ ను ప్రారంభించారు. దద్దాల ప్రభాకర్ గౌడ్ ఆహ్వానం మేరకు రైస్ మిల్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో సాయి కోపరేటివ్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ గోసల గోపాల్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి అనుచరులు పాలవల్లి పద్మనాభ రెడ్డి, అనుమల శెట్టి శివ, పూనూరు మురళీధర్ రెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, కే .గోపికృష్ణ, దద్దాల రామకృష్ణ గౌడ్, వెంకట్, గౌరవరం నరసయ్య, గుర్రం మల్లికార్జున్ చౌదరి తదితరులు పాల్గొని వ్యాపారం అభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

పేర్నాటి న్యాచురల్స్" ఉత్పత్తులను పరిశీలించిన ఎన్‌ఫోర్‌మెంట్ డెవలప్మెంట్ అథారిటీ

విశాలాంధ్రబ్యూరో–నెల్లూరు::సేంద్రియ వ్యవసాయ క్షేత్రంలో "పేర్నాటి న్యాచురల్స్" ఉత్పత్తులను పరిశీలించిన కేంద్ర అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ ఉన్నతాధికారులు రాపూరు మండలంలోని అకిలవలస గ్రామంలో ఉన్న సేంద్రియ వ్యవసాయ క్షేత్రంలో "పేర్నాటి న్యాచురల్స్" ఉత్పత్తులను పరిశీలించిన సెంట్రల్ అగ్రికల్చర్ అండ్ ప్రాసెస్డ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఎక్స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ హైదరాబాద్ బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ డి. పెద్దా స్వామి మరియు నెల్లూరు జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సుబ్బారెడ్డి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, హేమ సుష్మితలసేంద్రీయ వ్యవసాయ క్షేత్రం "పేర్నాటి న్యాచురల్స్" నందు ఉత్పత్తి చేస్తున్న నాణ్యమైన ఉత్పత్తులను ఇప్పటివరకమనదేశానికిసంబంధించి విక్రయాలు జరిగాయి. విదేశాలకు పెద్ద ఎత్తున ఎగుమతి చేసే అవకాశం లేదు, కానీ విదేశాలలో "పేర్నాటి నేచురల్స్" ఉత్పత్తులకు డిమాండ్ ఉన్న నేపథ్యంలో పేర్నాటి దంపతులు ఎక్స్పోర్ట్ లైసెన్స్ కొరకు దరఖాస్తు చేసుకోగా ఈరోజు "పేర్నాటి నాచురల్స్" ఉత్పత్తులను కేంద్ర ఉన్నతాధికారులు పరిశీలించారు. తమ సొంతపొలంలో సేంద్రీయ వ్యవసాయం ద్వారా నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేస్తున్న పేర్నాట "దంపతులను ఉన్నతాధికారులు ప్రశంసించారు. త్వరలో "పేర్నాటి న్యాచురల్స్"కు సంబంధించి ఎక్స్పోర్ట్ లైసెన్స్ విషయమైతమసంస్థకు సిఫారసు చేస్తామని ఉన్నతాధికారులు తెలిపారు.తమ "పేర్నాటి నేచురల్స్" సంస్థ తక్కువ కాలంలో అభివృద్ధి చెందడం పట్ల పేర్నాటి దంపతులు తమ సంతోషాన్ని తెలియజేశారు. మా సంస్థకు ఎక్స్పోర్ట్స్ లైసెన్స్ వస్తుందని ఆశా భావాన్ని వ్యక్తపరిచారు.

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగాఎదగాలి:సిఓఓ సంజయ్ కొత్త

విశాలాంధ్ర బ్యూరో -నెల్లూరు: విద్యార్థులు రాబోవు రోజుల్లో మంచి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అదాని కృష్ణపట్నం పోర్ట్ సిఓఓ సంజయ్ కొత్త పేర్కొన్నారు. గురువారం గూడూరులోని ఆదిశంకర ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు ఉడాన్ కార్యక్రమంలో భాగంగా అదానీ కృష్ణపట్నం పోర్ట్‌తోపాటు అదాని విల్మారను సందర్శించారు. తమ ఆలోచనలో వ్యవస్థాపకత లక్షణాలను పెంపొందించుకోవాలనే లక్ష్యాలతో పోర్ట్ ఆపరేషన్ మరియు ఆయిల్ ప్రాసెసింగ్ ఆపరేషన్ గురించి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు అదానీ కృష్ణపట్నం పోర్ట్ సిఓఓ వివిధ విషయాలను వివరించారు.ఇంజినీరింగ్ విద్యార్థులు సాంకేతిక విద్యలో భాగంగా పరిశ్రమలను సందర్శించడం వలన ప్రాక్టికల్‌గా పలు విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కవిలేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై తాసిల్దార్ సమీక్ష

విశాలాంధ్ర- బిట్రగుంట: ఎన్నికల ప్రధాన అధికారిఆదేశాలమేరకు మండలంలో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణలపై గురువారం బోగోలు మండల తాసిల్దార్ హేమంత్ కుమార్ బిఎల్‌ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి హామీ పథకం సమావేశ మందిరంలో బూత్ లెవెల్ అధికారులతో ఆయన మాట్లాడుతూ ప్రతిగ్రామ ఎన్నికల అధికారి ఎన్నికల సహాయకులతో కలిసి గ్రామంలోని ప్రతిగృహాన్ని సందర్శించి ఓటరు నమోదు ప్రక్రియలో ఎదురైన సమస్యలను కార్యాలయానికి చేరవేయాలని ప్రతిరోజు పూరించిన ఫారం(7)(8) వివరాలను తెలియజేయాలన్నారు. తెలుగుదేశంపార్టీ నాయకులు ఓటర్ల నమోదులు, తొలగింపులపై ఇచ్చిన ఫిర్యాదులను సత్వరం విచారించి పరిష్కరించే విషయమై చర్యలు చేపట్టి నివేదికను అందజేయాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్లు తాసిల్దార్ కార్యాలయసిబ్బంది విఆర్ఓలు పంచాయితీ కార్యదర్శులు మహిళా సంరక్షణ కార్యదర్శులు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

పలు దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తున్న దుద్దుకూరి

విశాలాంధ్ర-వరికుంటపాడు: ఉదయగిరి నియోజకవర్గం లో తనదైన శైలిలో ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అవిశ్రాంత కృషి చేస్తున్న ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ దుద్దుకూరి రమేష్. ఆయన విశాలాంధ్ర ప్రతినిధితో మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని గెలుపే ధ్యేయంగా పావులు కదుపుతున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నియోజకవర్గంలోని పలు దేవాలయాలకు ఆర్థిక సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్నారు. జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ను గెలిపిస్తే ఉదయగిరి నియోజకవర్గ సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. ప్రస్తుత పాలకులు అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని అన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

విద్యాభివృద్ధిలో బహుజన టీచర్స్ అసోసియేషన్ కీలక పాత్ర:ఎంఈవో-2

విశాలాంధ్ర -వలేటివారిపాలెం: విద్యాభివృద్ధిలో బహుజన టీచర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని మండలవిద్యాశాఖ అధికారి 2 ఏ.మల్లికార్జునరావు తెలియజేశారు. గురువారం బహుజన టీచర్స్ అసోసియేషన్ వలేటివారి పాలెం మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి 2 గా పనిచేయుచున్న ఏ. మల్లికార్జున్ రావు మాట్లాడుతూ మండల విద్యాభివృద్ధిలో బహుజన టీచర్స్ అసోసియేషన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు అదేవిదంగా మండల ఉపాధ్యాయుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి సంగా మహేంద్ర జిల్లా నాయకులు డి. వెంకటేశ్వర్లు, నూతలపాటి రమణయ్య,మండల బిటిఏ ప్రధాన కార్యదర్శి దేపూరి శివన్నారాయణ, బి టి ఏ నాయకులు నీలం నాగరాజు,కోటకొండ శ్యామ్,బాపట్ల శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యానాదుల రాజకీయ బేరి సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : సెప్టెంబర్ 9 తారీఖున గుంటూరు కాసు బ్రహ్మానంద రెడ్డి స్టేడియంలో జరుగుతున్న యానాదుల రాజకీయబేరి లక్ష మంది యానాదులతో జరుగుతున్న భారీ బహిరంగ సభకి సంబంధించి ఈరోజు కందుకూరు పట్టణంలో టిడిపి ఇన్చార్జ్ ఇంటూరి నాగేశ్వర రావుతో కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యానాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసి పెంచలయ్య ప్రకాశం జిల్లా అధ్యక్షులు కొమరగిరి మాల్యాద్రి ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చేవూరి దుర్గాప్రసాద్ మరియు తదితరులు పాల్గొన్నారు.

రెండవ దశ డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్లు 28 ఆగస్ట్ నుండి ప్రారంభం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండవ దశలో డిగ్రీ కోర్సుల్లో ప్రవేశానికి ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ఆగస్ట్ 28 నుండి ప్రారంభమౌతుందని కళాశాల ప్రిన్సిపాల్, డా. యం. రవి కుమార్ తెలియజేశారు. రాష్ట్ర ఉన్నత విద్యా మండలి సూచనల మేరకు మొదటి దశలో డిగ్రీ కోర్సుల్లో భర్తీ కాని సీట్లకు రెండవ దశలో ప్రవేశం కల్పిస్తున్నారు. సెప్టెంబరు 1 న ఆఖరు తేదీ. కళాశాలలో అన్ని కోర్సుల్లో ఖాళీలు ఉన్నాయన్నారు. అభ్యర్థులు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ల కోసం కళాశాలలో హెల్ప్ లైన్ డెస్కును సంప్రదించాలన్నారు. మరిన్ని ఇతర వివరాలకు 9440181727, 9440215588, 9440221228 మొబైల్ నెంబర్లను సంప్రదించవచ్చునన్నారు.

రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శిగా ఖాదర్ బి

విశాలాంధ్ర - కావలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాష సంక్షేమ సంఘం మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా కావలి పట్టణానికి చెందిన షేక్ ఖాదర్ బి ని నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూర్ బాష సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎస్.ఎస్. బాజి ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఖాదర్ బి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్ను రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నిమించినందుకు ధన్యవాదములు తెలుపుతూ, నాకు ఇచ్చిన బాధ్యతలలో ఎలాంటి లోపము లేకుండా నిర్వహించి రాష్ట్ర సంఘానికి మంచిపేరు తెస్తానని తెలియజేశారు.

వరికుంటపాడు ఎస్టి కాలనీలో అమానుషం

ఆరేళ్ల పాపపై అత్యాచారం

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడు ఎస్టి కాలనీలో అమానుషం చోటుచేసుకుంది. అభం శుభం తెలియని ఆరేళ్ల పాపపై అత్యాచారం చేసి పరారైన నిందితుడు. కావలి డిఎస్పి వెంకటరమణ, ఉదయగిరి సీఐ గిరిబాబు, వరికుంటపాడు సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ శ్రీనివాస్‌లు ఆ ప్రదేశానికి వెళ్లి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ నిందితున్ని త్వరలోనే పట్టుకొని శిక్షిస్తామని అన్నారు.

అర్హులందరికి జగనన్న పథకాలు:ఎమ్మెల్యే మేకపాటి

అన్ని వర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి జగనన్న లక్ష్యం -జమ్మవరంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-అనుమసముద్రంపేట: రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని, గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో పేదలందరికి అందచేసిన సంక్షేమ పథకాలే వారి అభ్యున్నతికి నిదర్శనమని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం ఏఎస్ పేట మండలం జమ్మవరం సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డికి ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాలను వివరిస్తూ సంక్షేమ లబ్ది కరపత్రాలను అందచేశారు. అనంతరం ప్రజలు తెలిపిన సమస్యలను అధికారులకు తెలిపి పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యం పనిచేస్తున్నారని, అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన అభివృద్ధి పనులను ముమ్మరంగా నిర్వహిస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారని వివరించారు.కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా సంక్షేమ పథకాలు దూరమైన లబ్దిదారులకు గురువారం ఆ సంక్షేమ పథకాలను వర్తింప చేస్తూ నిధులు విడుదల చేసి నూటికి నూరు శాతం సంక్షేమ పథకాలను అమలు చేశారని వివరించారు. మహిళా అభ్యున్నతి కోసం ప్రధానంగా సంక్షేమ పథకాలను అందచేస్తూ వారందరిని ఆర్థికంగా బలవంతులను చేస్తున్నారని, దీని ద్వారా వారి కుటుంబాలు సైతం ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. జగనన్న సంక్షేమ పాలనతో పేదరికం తగ్గుముఖం పట్టిందని, ఈ విషయాలన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. జమ్మవరం ఎస్సీ కాలనీకి చెందిన గంగపట్ల రవీంద్రమ్మ భర్త వెంకటరమణయ్య ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందడంతో వారి కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తున్న వైఎస్సార్ భీమా చెక్కు రూ.5లక్షలను వారికి అందచేశారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనకు నూటికి నూరు మార్కులు వేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో తామంతా జగనన్న వెంట నడిచేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెబుతున్నారని ఎమ్మెల్యే మేకపాటి పేర్కొన్నారు. ఏ ఎస్ పేట మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విలేకరుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన స్పందించి ఏఎస్ పేట మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా అందుతున్నాయని గడపగడపకు వెళ్ళిన సందర్భంగా ప్రజలు సైతం సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి పద్మజా రెడ్డి, సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి మాజీ సొసైటీ అధ్యక్షులు నరసింహారెడ్డి, తాసిల్దార్ రమణారావు ఎంపీడీవో కార్యాలయం పరిపాలనాధికారి శ్రీనివాసులు, నాయకులు మల్యాద్రి నాయుడు శ్రీనివాసులు రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జిలాని భాష, షబ్బీర్ భాష, జమ్మ వరం నాయకులు రమణయ్య, వెంకయ్య, రంగారెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు నాయుడు, ఖాదర్ భాష పాల్గొన్నారు.

సిఐటియూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల రాస్తారోకో

విశాలాంధ్ర - కావలి: ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్ళకుండా మున్సిపల్ కార్మికులకు ముందస్తు నోటిసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నుండి గాంధీ బొమ్మ సెంటర్, కూరగాయల మార్కెట్, శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అక్కడ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నందున, ముఖ్యంగా ముఖ్యమంత్రి కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వానికి తెలియ చేయాలని ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపునివ్వగా ఆ కార్యక్రమానికి వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని కార్మికులకు పోలీసుల ద్వారా ముందస్తు నోటీసులు ఇప్పించడం చాలా దుర్మార్గమైన విషయమన్నారు. మహిళా కార్మికులకు కూడా నోటీసులు ఇచ్చి రకరకాలుగా బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పోరాటాలు చేస్తుంటే ఆ పోరాటాలను అణిచివేయాలని చూసిన ప్రభుత్వాలు ఏవి కూడా మనుగడలో లేవని, ప్రశ్నించే గొంతును నొక్కి వేయాలని చూడడం చాలా దుర్మార్గమని, ఈ ఆలోచనలు ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి మధుసూదన్ రావు, తలపల రత్నం, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు, కార్యదర్శిలు తురక సీనయ్య, బిడదల మహేష్, నాయకులు ఒంగోలు రమేషు, కావలి బాబు, పరుశు జేమ్స్, క్రాంతి కుమార్, మహిళా నాయకులు పల్లిపాటి అనిత, పరుస చిన్నమ్మ ,లేటు రాజ్యలక్ష్మి, మున్సిపల్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలో

మూడో విడత దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : పట్టణంలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ లో 2023 - 2024 సంవత్సరానికి మూడో విడత ప్రవేశాలకు దరఖాస్తులను ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ ప్రిన్సిపల్ జే .హెచ్ హర్షవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-2024 సంవత్సరానికి మొదటి రెండోవ విడత వివిధ ట్రేడులలో చేరగా మిగిలిన ఖాళీ సీట్ లకు మూడో విడత ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎస్.ఎస్.సి, ఆ పై హర్హత కలిగిన అభ్యర్థులు www.iti.ap.gov.in అనే వెబ్ సైట్ ద్వారా ఆగస్టు 27 తేదీ సాయంత్రం ఆరు గంటల లోపు స్టేషన్ చేసుకొని అప్లికేషన్ ఫామ్ను ప్రింట్ తీసుకొని భద్రపరుచుకోవాలన్నారు. ఆన్లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోలేని వారు ఆగస్టు 27 సాయంత్రం మూడు గంటల లోపు కందుకూరులోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ లో రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకున్నవారు ఆగస్టు 28 ఒరిజినల్ సర్టిఫికెట్లు తీసుకొని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలు ధృవీకరించాలన్నారు. అనంతరం ఆగస్టు 30వ తేదీ ఫిట్టర్, డ్రాఫ్ మెన్ సివిల్, మెక్ డీజిల్, కోఫా ట్రేడులలో కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

వెంకయ్య స్వామి ఆరాధన వే డుకలు

విశాలాంధ్ర-రాపూరు: రాపూరు పట్టణంలోని తిక్కన పార్కు సమీపంలో వెలసి యున్న శ్రీ శ్రీ వెంకయ్య స్వామి ఆలయం వ ద్ద గురువారం 17 వ వెంకయ్య స్వామి ఆరాధన సందర్భంగా నిర్భయాంభ అమ్మ (గౌరమ్మ) ఆధ్వర్యంలో వెంకయ్య స్వామి 17 వఆరాధన రంగ రంగ వైభ వంగా జరిగింది ఈ సందర్భంగా నిర్భయాంభ (గౌరమ్మ) తెలియ జెస్తు శ్రీశ్రీ వెంకయ్య స్వామి 17 వ ఆరాధన మహోత్సవంలో పా ల్గొన్న భక్తులందరికి వెంక య్య స్వామి కృపా కటాక్షలు కలగాల ని తీర్థం ప్రసాదులు స్వీకరించిన భక్తుల కు అన్నదానకార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు కు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా అన్ని సౌక ర్యా లను కల్పించడం జరిగిందని నిర్భయాంభ (గౌరమ్మ) తెలియ జెసారు.ఈ మహత్తరకార్యక్రమ మంల సేవలందంచిన గూడూ రు దేవుడమ్మ, కాళహస్తి ,రత్న మ్మ, నెల్లూరు మైనూరు సుబ్బా రావు, తిప్పారుపాడు రవణమ్మ రేఖపల్లి నరసింహారావు,మైసూ రు విజయలక్ష్మి,భక్తులు పాల్గొ న్నారు.

నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ జాతీయ బృందాల పరిశీలన

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు:స్వచ్ఛ సర్వేక్షన్ ర్యాంకులను కేటాయించేందుకు జాతీయ బృందం నగరంలో పర్యటిస్తున్నారు. కేంద్ర స్వచ్ఛ సర్వేక్షన్ బృందాలు స్థానిక 21, 15, 16, 8 డివిజనుల్లోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులలో భాగంగా వాస్తవాలను తెలుసుకునేందుకు గురువారం పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ, డ్రైను కాలువలు, డీ సిల్టేషన్ తదితర విభాగాల్లో డివిజనుల వారీగా సేకరించిన వివరాలను స్వచ్ఛ సర్వేక్షన్ కేంద్ర వెబ్సైట్ కి ఆన్లైన్ లో అప్లోడ్ చేసి, సమాచారాన్ని స్వచ్ఛ సర్వేక్షన్ విభాగంలో అప్డేట్ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ బృందానికి ప్రజలంతా పూర్తి స్థాయిలో సహకరించి నగర పాలక సంస్థ చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను పారదర్శకంగా వారికి తెలియజేయాలని కోరారు. ప్రజలంతా స్వచ్ఛ సర్వేక్షన్ ఓటింగ్ లో పాల్గొని నెల్లూరు నగర పాలక సంస్థ ఉత్తమ ర్యాంకును సాధించేందుకు దోహదపడాలని కమిషనర్ ఆకాంక్షించారు

అంతరిక్ష విజ్ఞాన పుస్తకాల వితరణ

విశాలాంధ్ర - కావలి: జర్నలిజంలో రెండు దశాబ్దాలుగా కొనసాగుతూ ఆకస్మిక మృతి చెందిన అల్లూరు ప్రజాశక్తి రిపోర్టర్ కె. రాజశేఖర్ జ్ఞాపకర్థం హ్యాపీ సేవాసంస్థ అంతరిక్ష విజ్ఞానంకు సంబంధించిన పుస్తకాలను విద్యార్థులకు అందజేసింది. రూరల్ మండలంలోని ఆర్.సి.పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు ఘనీ భాష, సామాజిక వేత్త ఎం.మాలకొండారెడ్డి తదితరులతో కలిసి ప్రధానోపాధ్యాయులు ఏ.జగన్నాథ్ కు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞాన పర అంశాలపై జర్నలిస్ట్ రాజశేఖర్ కు ఎనలేని ఆసక్తి అని, ఆయన మృతి వారి కుటుంబానికే కాకుండా సమాజానికి కూడా తీవ్రమైన లోటన్నారు. వారి జ్ఞాపకార్థంగా చంద్రయాన్ 3 దిగ్విజయాన్ని పురస్కరించుకుని ప్రాథమికంగా అంతరిక్ష విజ్ఞానానికి సంబందించిన పుస్తకాలు అందిస్తున్నట్టు వివరించారు. ప్రధానోపాధ్యాయులు జగన్నాద్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమికంగా అంతరిక్ష సమాచారాన్ని వివరంగా ఈ పుస్తకాలను ఉపయోగించి తెలుసుకోవచ్చన్నారు. సంస్థ అధ్యక్షుడు ఘనీభాషతోపాటు సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అందరి మన్ననలు పొందిన పాత్రికేయులు రాజశేఖర్ కుటుంబాన్ని ప్రభుత్వం, రాజకీయ పార్టీల నేతలు అన్నివిధాలా ఆదుకోవాలన్నారు. ఇందులో ఉపాధ్యాయులు, సంస్థ సభ్యులు వి. వెంకటరమణ, ఎం. మహేష్, డి. వెంకటసురేంద్ర రెడ్డి, పి. ఫయాజ్, పి. వీణామాధవి, వి.సురేష్, ఆర్. వెంకటేశ్వర్లు, జె.వి.ఏ. కుమార్, ఎస్. హర్షవర్ధన్, టీ.బి.ఈ.రాణి తదితరులు పాల్గొన్నారు.

వెంకయ్య స్వామి 29వ ఆరాదన ఉత్సవాలు

విశాలాంధ్ర-కలువాయి : మండలకేంద్రంలోని వెంకయ్య స్వామి ఆలయంలో గురువారం 29వ ఆరాధన సాయిబాబా 28వ ఆరాధన ఉత్సవాలులో భాగంగా వెంకయ్య స్వామి ఆలయంలో పూజలు ఘనంగా నిర్వహించారు. 29వ ఆరాధనో ఉత్సవాలను పురస్కరించుకొని ఉదయం స్వామివారికి సుప్రభాత సేవ, అభిషేకం, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్నం, రాత్రికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు భారీగా పాల్గొన్నారు.

వైసిపి లో పలువురు చేరిక

విశాలాంధ్ర - కావలి: "గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం" పట్టణంలోని 31వ వార్డులో స్థానిక ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గురువారం పర్యటించారు. స్థానిక ప్రజలు, నేతలు ఘన స్వాగతం పలికారు. 4 సంవత్సరాలలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల గురించి ఇంటి ఇంటికి తిరిగి ప్రజలకు ఎమ్మెల్యే వివరించారు. ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ ని వీడి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

ఉత్తరక్రియలకు హాజరైన ఎమ్మెల్యే

విశాలాంధ్ర- అనుమ సముద్రంపేట: ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆత్మకూరు ఏఎస్పేట మండలాల్లో జరిగిన ఉత్తరక్రియలలో శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గురువారం హాజరయ్యారు.ఏఎస్ పేట మండలం చౌటభీమవరం వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మాదాల హజరత్తయ్య ఇటీవల మృతి చెందడంతో వారి ఉత్తరక్రియలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అదే విధంగా ఆత్మకూరు మండలం వెన్నవాడ మాజీ సర్పంచ్ చల్లగొండ్ల నరసమ్మ ఉత్తరక్రియల్లో పాల్గొని ఆమె చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

దశదినకర్మకు హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు

విశాలాంధ్ర- వలేటివారిపాలెం: వలేటివారి పాలెం మండలం కూనిపాలెం గ్రామం నందు నేతి కొండయ్య తల్లి శింగమ్మ దశదినకర్మ కార్యక్రమానికి హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కందుకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం గ్రామ సర్పంచ్ నవులూరి రాజా రమేష్, నాయకులు చెంచు నాయుడు, ఘట్టమనేని మాల్యాద్రి, నేతి నరసింహం, దామా రమేష్, తాటికొండ రమణయ్య మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

జనసేన పార్టీ యూత్ లీడర్‌గా రఘు వర్మ

విశాలాంధ్ర - కావలి : నియోజకవర్గం జనసేన పార్టీ యూత్ లీడర్ గా పోకల రఘువర్మ (చంటి) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రఘువర్మ మాట్లాడుతూ ఇప్పటివరకు ఎన్నో ప్రభుత్వాలు అధికారం చేపట్టినా, యువత వైపు మాత్రం ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందన్నారు. ఆంధ్ర రాష్ట్ర యువత వలసలు తప్పడం లేదని, యువత తమ కాళ్ళపై తాము నిలబడుటకు, ఉన్నత విద్యలు అధిరోహించుటకు, ఏ ప్రభుత్వం ఎలాంటి సహకారాలు యువతకు అందించడం లేదంటూ ఘాటుగా విమర్శించారు. సొంత కంపెనీలతో, సొంత వ్యాపారాలు వారి తెలివితేటలతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయగల సత్తా యువకులకు ఉందని, అలాంటి యువతకు ఏ పార్టీ భరోసా ఇవ్వనప్పటికీ, జనసేన పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు. రాబోయే నెలలో మొదటి వారంలోపు జనసేన పార్టీ కావలి టౌన్, రూరల్ ఏరియాలలో జనసేన పార్టీ యువత కమిటీని నిర్మించబోతున్నామని తెలిపారు. ఏ ఇబ్బంది కలిగిన తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఇలాంటి యూత్ వింగ్ లో జనసేన పార్టీకి సేవ చేయడానికి తమ సహాయ సహకారాలు అందించినటువంటి నియోజకవర్గ ఇన్చార్జ్ అలహరి సుధాకర్‌కి, నెల్లూరు జిల్లా నాయకులకు, నాదెండ్ల మనోహర్ కి కృతజ్ఞతలు తెలిపారు.

అక్కరాజు వారి కండ్రిక భూములపై గ్రామస్తుల ఆందోళన

విశాలాంధ్ర- బిట్ర గుంట: బోగోలు మండలం అక్కరాజు వారి కండ్రికలోని సర్వే నంబరు 935 936లలో సాగుచేస్తున్న 150 ఎకరాల మెట్ట భూముల విషయమై అక్కరాజు వారి కండ్రిక చెంచు లక్ష్మీపురం గ్రామస్థులు కొందరు గురువారం ఆందోళనకు దిగి భూమి మరమ్మత్తు పనులను అడ్డుకున్నారు. గ్రామానికి సంబంధించిన భూములను అధికార పార్టీ అండదండలతో కొందరు వ్యక్తులు దురాక్రమణ చేస్తుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. అయితేదీనిపై భూముల ప్రధాన సాగుదారుడు కోడూరు లక్ష్మీరెడ్డి వివరణ ఇస్తూ 2007వ సంవత్సరంలో తాను, మరికొంత మందిరైతులు కలిసి డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు దేవరాల రత్తయ్య మరికొంత మంది వద్దనుండి 150ఎకరాల భూమిని కొనుగోలు చేసిరిజిస్టర్ చేయించుకున్నా మన్నారు .అందుకు సంబంధించిన దస్త్రాలతో పాటు భూమిని కూడా సాగుచేస్తూ ప్రభుత్వానికి చెల్లించవలసిన శిస్తులు వగైరాలు చెల్లిస్తున్నామన్నారు. అయితే గ్రామంలో కొంతమంది, అమాయక రైతులను రెచ్చగొట్టి తమ పనులను అడ్డుకుంటున్నారని ఈవిషయమై ఉన్నతాధికారులకు,పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు. అయితే గ్రామంలో జరుగుతున్న ఈభూ వివాదం చిలికి చిలికి గాలివాన కాక ముందే రెవిన్యూ అధికారులు చొరవతీసుకొని సత్వర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు.

బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తి

విశాలాంధ్ర- కందుకూరు రూరల్ : బాలికపై లైంగిక దాడి చేసిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి రామచంద్ర తెలిపారు. స్థానిక డిఎస్పీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో రెండవ తరగతి చదువుతున్న ఐదు సంవత్సరాల బాలికపై అదే ఏరియాకి చెందిన 50 సంవత్సరాల మస్తాన్ వలి మాయమాటలు చెప్పి బాలికకు చాక్లెట్లు ఇచ్చి లైంగిక దాడికి పాల్పడ్డారని సదరు బాలిక బంధువులు పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్సై హనీఫ్ కేసు నమోదు చేయటం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు కందుకూరు డిఎస్పి రామచంద్ర పర్యవేక్షణలో కందుకూరు సిఐ ఎస్.కె. నఫీజ్ బాషా, పట్టణ ఎస్సై ఎస్.కె హనీఫ్ భాష వారి సిబ్బందితో ముద్దాయిని పట్టణంలోని జుమ్మా మసీదు వద్ద అరెస్టు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.